## బహుజన వీరుడు పండుగ సాయన్న: ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్,మేజర్‌న్యూస్:** బహుజన వీరుడు పండుగ సాయన్న అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం హన్వాడ మండల కేంద్రములో బహుజన వీరుడు పండుగ సాయన్న విగ్రహాన్ని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నీలం మధు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మంత్రి పి చంద్రశేఖర్, ఎన్ పి వెంకటేష్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కం జనార్ధన్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, పెద్ద విజయ్ కుమార్, లక్ష్మణ్ యాదవ్, మహేందర్, కృష్ణయ్య పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు పల్లెమూరి యాదయ్య, మైత్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 18 జూలై 2024 | పేజీలు 8


# సాగునీటి విడుదల

### - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేయడం జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పాలమూరు జిల్లా కరువు జిల్లాగానే కష్టాలను, కన్నీటిని దిగమింగుకుని ఇక్కడి జనం బతుకు జీవుడా అంటూ వలసలు వెళ్లేలా చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాలమూరు బిడ్డల తెగువ చూసిన ఒకప్పటి వలసల జిల్లా పాలమూరు ఇప్పుడు అన్నపూర్ణగా మారిందన్నారు. కరోనాతో అల్లాడుతున్న ప్రజల ఆకలిని....అవసరాలను తీర్చేందుకు ముందుకొచ్చిందన్నారు. జూరాల ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేశామని, రైతులకు రైతుబంధు, వ్యవసాయానికి 24గంటలు ఇవ్వడంతో పాటు.. సాగు నీటి అవసరాల కోసం రిజార్వయర్‌లను పూర్తి చేసి వ్యవసాయానికి పెద్ద పీట వేసిందన్నారు. సాగునీటిని అవసరాల కోసం కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేసినట్లు పేర్కొన్నారు.కృష్ణా నదికి వరద ఉధృతి పెరగడంతో అల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తివేశారు. దీంతో దిగువన ఉన్న నారాయణ పూర్ జలాశయంలోకి వరద చేరుకుంటోంది. ఇవాళ నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. గద్వాల జిల్లా రైతాంగం 30 ఎకరాల నుండి 50 ఎవరాల వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగుతుంది. రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగింది, కావున రైతులు నీటిని వృధా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. నడిగడ్డలో ప్రతి ఎకరకుసాగు

మిగతా 2లో



# అడిగేదెవరు..? ఆపేదెవరు..?

- పట్టపగలే కృష్ణ నది నుంచి ఇసుక దోపిడీ, కర్ణాటకకు తరలింపు
- అధికార పార్టీ నాయకులు యాదేచ్ఛగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ సోమ్ము చేసుకుంటున్నారు
- పగలు రాత్రి తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు

**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా దందా జోరుగా కొనసాగుతోంది. కృష్ణ నదిలో అక్రమ ఇసుక రవాణా దొంగలు పడ్డారు. పగలు రాత్రి తేడా లేకుండా తోడేళ్ళా వలే నిత్యం జెసిబి లు, హిటాచీలు పెట్టి అక్రమార్కులు ఇసుకను తోడేస్తున్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని ముడుమాల్,టైరోడు కృష్ణా నది పరివాహక ప్రాంతాలు నది తీరం ఇసుక అక్రమ రవాణాకు కేంద్రంగా మారింది. అధికార పార్టీ నాయకులు గత నాలుగైదు రోజుల నుంచి పగలు రాత్రిలో నది నుంచి టిప్పర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తు వేలకు వేలు సోమ్మ చేసుకుంటున్నారు. పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సంబంధిత శాఖ అధికారులు అటువైపు దృష్టి సారించకపోవడం పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. బుధవారం పట్టపగలు అధికార పార్టీ నాయకులు ముడుమాల్ గ్రామంలోని తీరంలో కృష్ణ నదిలో ఒక పక్క నీళ్ళు పారుతున్న మరోపక్క కృష్ణ నదిలోకి అక్రమార్కులు తాత్కాలిక మొరంతో రోడ్డు వేసుకొని హిటాచిల ద్వారా టిప్పర్లతో నది ఒడ్డు సమీపంలో ఇసుకను తరలించి పెద్ద ఎత్తున డపు చేస్తున్నారు. అక్కడ నుంచి

మిగతా 2లో

## అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగా

# ప్రతి ఒక్కరం పనిచేద్దాం

### - ప్రతిరోజు 3గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి
### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నదాతల శ్రేయస్సు, అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష, ఉపాధ్యక్ష, డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మొదటి వారంలో రూ. లక్ష యాభై, రెండోవారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని, రైతులెవ్వరు అధైర్య పడకూడదని, రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీ లోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద కాలువలకు తూముల ఏర్పాటు చేసి మేమే నీళ్లు తీసుకువచ్చామన్న విధంగా ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జునసాగర్, కోయిల్ సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు ,సరళ సాగర్, జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి హత్య కేసు త్వరగా చేదిస్తాం

- హత్య కేసుకు సంబంధించి స్పెషల్ టీమ్ ఏర్పాటు
- ఐజి సత్యనారాయణ, డిఐజి ఎల్ఎస్ చౌహాన్



**చిన్నంబావి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని లక్ష్మీపల్లి గ్రామంలో మే 23 న జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో భాగంగా ఈ రోజు హత్యా సంఘటన స్థలాన్ని పరిశీలించిన మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ ,డిఐజి ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ, సీఐ, మండల ఎస్ఐ రమేష్ తదితరుల ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.హత్యకు సంబంధించి గ్రామంలో పలువురిని విచారిస్తున్న సందర్భంలో హత్య జరిగి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు నిందితులను శిక్షించకపోవడం దారుణమని ఇంత అడ్వాన్స్ టెక్నాలజీ ఇంతమంది పోలిస్ బృందాలు రెండు నెలలైన నింధితులను పట్టుకోకపోటం కేసును నీరు కారుస్తున్నారని గ్రామంలో ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా నిందితులను త్వరగా పట్టుకొని శిక్షించాలని ఐ జి ని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ మంత్రుల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సమావేశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని డిజిపి జితేందర్ ని కేసు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారని, అందులో భాగంగా సంఘటన స్థలాని పరిశీలించడం జరిగిందని అన్నారు. త్వరలోనే ఈ హత్య లో పాల్గొన్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పట్టుకొని శిక్షించడం ఖాయమని అన్నారు. కేసు కు సంబంధించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఐ జి తెలిపారు డిఎస్పి కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో బృందాన్ని చేస్తున్నామని

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
18 జూలై 2024

## అడిగేదేవరు..? ఆపేదేవరు..?

(మొదటి పేజీ తరువాయి)

సరిహద్దు కర్ణాటక రాయిచూర్ ,యాద్గిగిరి పరిసర ప్రాంతాలకు యోథేచ్ఛగా పట్టపగలే పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కొక్క టిప్పర్ కు 25 వేల నుంచి 35 వేల రూపాయలు పలుకుతూ అక్రమార్కులు వేలకు వేలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మామూలు మత్తులో పడి చోద్యం చూస్తున్నారే. తప్ప వారి పై చర్య లు శూన్యం ముఖ్యంగా నది తీరంలో పంట పొలాలకు ఇసుక రవాణాతో భూగర్భజలాలు పడిపోతున్నాయని సమీప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సహజ వనరులను అక్రమార్కులు కొల్లగొడుతూ ప్రభుత్వానికి గండి కొడుతున్న ఈ అక్రమ ఇసుక రవాణా ఆడిగేదేవరు అపేదేవరని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుని మండలంలోని కృష్ణా నది ఇసుకను,సహజ వనరులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సాగునీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

నీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు. అయితే నీటి విడుదలతో ధరూర్, గద్వాల, మానవపాడు, ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాం రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బషీర్, నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ రెడ్డి హత్య కేసు త్వరగా చేదిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



అందులో సభ్యులుగా సిఐ పాల్, ఆత్మకూరు సిఐ శివకుమార్ వుంటున్నారని వీళ్లు రోజువారీ దర్యాప్తు చేస్తారని తెలిపారు. ఈ కేసు విషయంలో దర్యాప్తు పూర్తి అయ్యే వరకు రాజకీయ నాయకులు సమయమనం పాటించాలని అన్నారు. బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య సంబంధించి అన్ని కోణాలలో పర్యవేక్షిస్తున్నామని కేసుకు సంబంధించి చిన్నపాటి ఎవిడెన్స్ మిస్ చేయకుండా మా పోలిస్ బృదం పనిచేస్తుందని తెలిపారు.

## కేటీఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావు లను జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రులతో కలిసి గద్వాల నియోజకవర్గ తాజా రాజకీయా పరిమాణాలు పై చర్చించారు. త్వరలో కేటీఆర్, హరీష్ రావు లు గద్వాలకు రానున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగడి బస్వరాజు, మోనేష్, తిరుమల్, కంగారు తిమప్ప, రాయపురం వీరేష్, నల్లరెడ్డి, మద్దిలేటి, తిపయ్య, రాజు, కరెప్ప, గట్టు వెంకటేష్, బి.గోపాల్, మల్లికార్జున్, నాగరాజు, వీరేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలువు దీరిన మార్కెట్ కమిటీ పాలకవర్గం

### - చైర్మన్, వైస్ చైర్మన్ , డైరెక్టర్లను సన్మానించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం కొలువుదీరింది. ఉదయం 10:30. గంటలకు నిర్వహించిన ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లతో పాటు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తన చాంబర్‌లో మొదటి సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతుల మద్ధతు ధరను ఎప్పటికప్పుడు రైతులకు అందించే విధంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి దఫాలోనే చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా ఎంపిక కావడం అదృష్టంగా భావించాలని మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మార్కెట్ ఆదాయాన్ని పెంచి రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్,మార్కెట్ కార్యదర్శి లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

# చినుకు పడిందంటే చిత్తడి చిత్తడిగా దేవరకద్ర మార్కెట్

### - మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయండి అంటూ రైతులు మహిళల ఆవేదన



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్రల్లో గంటపాటు భారీ వర్షం చినుకు పడిందంటే చిత్తడిగి మారుతున్న దేవర్కద్ర మార్కెట్ యార్డ్. మండల కేంద్రంలోని బుధవారం నాడు దేవరకద్ర సంత మార్కెట్ యార్డ్ సందర్భంగ మండల చుట్టుపక్కల ఉన్నటువంటి రైతులు మహిళలు చిరు వ్యాపారస్తులు కూరగాయలు అమ్మడానికి తీసుకొని వస్తారు కానీ ఈరోజు మూడు గంటల టైం సమయంలో గంట పాటు భారీ వర్షం రావడంతో చిరు వ్యాపారస్తులు . వర్షంలో తడుసుకుంటూ అలాగే అమ్ముకున్నారు కనీసం మార్కెట్ యార్డ్ షెడ్డు ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు రైతులు వ్యాపారస్తులు కోరుతున్నారు. చినుకు పడిందంటే చిత్తడి చిత్తడిగా మారుతుందని వర్షాకాలం మొత్తం పండించిన కూరగాయల వ్యాపారస్తుల మందిరం నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు పాలకులు గమనించి మార్కెట్ యార్డ్ షెడ్యూను ఏర్పాటు చేస్తే బాగుంటుందని. చిరు వ్యాపారస్తులు రైతులు మహిళలు వారు కోరుతున్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ -ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించ డమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మునిసిపాలిటీ పరిధిలోని నాగనూల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులను పంపిణీ చేసి, ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినతర్వాతముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన భవన నిర్మాణాలను చేపడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలలలో నూతన భవన నిర్మాణాలను ఏర్పాటు చేసేందుకు దాతల సహకారాన్ని కోరడం జరిగిందని, త్వరలో పలు పాఠశాలల్లో భవన నిర్మాణాలను చేపడతామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి గురుకుల విద్యాలయంలో తాగునీటి సమస్య మూత్రశాలల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని కోరగా వెంటనే స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు,కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మహా సుదర్శన యాగంలో జాయింట్ కలెక్టర్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలం గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం మహా సుదర్శన యాగం నిర్వహించారు. ఈ యాగంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ హాజరై మహా సుదర్శన యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సుదర్శన యాగంలో బ్రాహ్మణులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 158 దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### - 205 మంది దంపతులతో చండీ హెూమాలు
### - శ్రీకాళచక్ర యాగశాలను వేలాది భక్తుల సందర్శన
### - 15మంది దంపతులతో పుత్ర కామేష్టి యాగం



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** మానవ జన్మలో మోక్షము సూక్ష్మ రూపంలో పూజా కైంకర్యాలు చేసి ఈ జన్మ మోక్షము పొందుటకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించిన వారికి పుణ్యఫలితం దక్కుతుందని, జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీ లోబుధవారంయాగశాల మంటపంలో ఏర్పాటు చేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో 158 దంపతులతో ప్రత్యేకంగా శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి వారి అమృత భాషణంతో వేద వేదమూర్తులైన బ్రాహ్మణాలచే కైంకర్యాక్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామి వ్రతకల్పని పంచ కథలతో స్వామివారి ప్రత్యేకంగా భా షనంచేశారు.వేద బ్రాహ్మణులచే పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇహపర సాధనకు చండీ హెూమం ఉత్తమమైనటువంటిదని,ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని భక్తులచే సామూహిక హెూమాలలో భాగంగా 205 దంపతులతో చండి హెూమం నిర్వహించడం జరిగిందని శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ అన్నారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈరోజు 9వేల మంది పైగా అన్న ప్రసాదం స్వీకరించారు.ఈనెల 18నగురువారం నాడు ఉదయం నవగ్రహ మరియు నక్షత్ర హెూమాలు, పుత్ర కామేష్టి హెూమాలు, సాయంత్రం 6 గంటలకు శ్రీకాళచక్రం లక్ష దీపోత్సవం సామూహిక లక్ష దీపారాధన ప్రత్యేకంగా భక్తులు మహిళలచే నిర్వహించినట్లు తెలిపారు. వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేద మంత్ర చరణల మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలలో భక్తులు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన అన్నారు.

# శ్రీ భవాని రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండలం పరిధిలోగల పల్క పల్లి శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులను ఆలయ ట్రస్ట్ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు : ఏవో తనూజ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రైతు వేదికల్లో గురువారం రుణమాఫీ లబ్ధిదారులతో సంబరాలు జరుపుకోనున్నట్లు మండల వ్యవసాయ అధికారిని తనూజ తెలిపారు. ఈ రోజు 18వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల ఖాతాలోకి నేరుగా డబ్బులు జమ అయ్యేటట్లు లాంఛనంగా లక్షలోపు రుణాలమాఫీని ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ రైతు వేదిక దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా రైతులు వీక్షించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమానికి రైతులు బ్యాంకు ప్రతినిధులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో కరాటే పోటీలకు జమాల్ ఎంపిక



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్ లో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి తైక్వాండో కరాటే పోటీలల్లో గెలుపొందిన వారికీ బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు వారిలో అద్భుతమైన ప్రతిభ కనబర్చిన పట్టణానికి చెందినా అర్శమొలల డాక్టర్ జమీల్ కుమారుడు జమాల్ పోటీలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు గోల్డ్ మెడల్ సాధించిన జమాల్ నీ అచ్చంపేట మసీద్ కమిటి సదర్ సిద్దిఖ్, హాజీ, రిపోర్టర్ తాహెర్, మాజీ ఎంపిపి రామనాథం శాలువతో సన్మానించారు అదే విధంగా ఈనెల 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి తైక్వాండో కరాటే పోటీలకు జమాల్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో కూడా రాణించాలని సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్లకు చెందిన 60 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. ప్రజా సంక్షేమ పాలనలో భాగంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, మండల అధ్యక్షులు బుర్ల వెంకటయ్య, జడ్చర్ల టౌన్ అధ్యక్షుడు మినహాజోద్దీన్, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, నిత్యానందం, మాలిక్ షాకీర్, రవిశంకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ, కౌన్సిలర్ రమేష్, ఎర్ర ఆనంద్, అనుప కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, తుంగ రఘు, వన్నాము కృష్ణయ్య, కాజా అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్వుడి స్ఫూర్తిని భావితారాలకు అందించాలి

## - ఏకలవ్య జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు



**లింగాల, మేజర్ న్యూస్:** ఎరుకల కుల దైవం, విలువిద్య కారుడు ఏకలవ్యుడి స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు నల్లగొండ శ్రీ నివాసులు పిలుపునిచ్చారు. బుధవారం ఏకలవ్య జయంతి వేడుకల్లో భాగంగా లింగాలలోని ఏకలవ్య విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున ఏకలవ్య జయంతిని ప్రతి ఏడాది ఏకలవ్య వారసులకు, సమాజానికి మన ఉనికిని చాటుతూ ఏకలవ్య జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఏకలవ్యుడు అంటే గుర్తొచ్చేది మహాభారతం అని గుర్తుచేశారు. గురువు లేకపోయినా ద్రోణాచారుడిని గురువుగా స్మరిస్తూ స్వతహాగా విలువిద్య నేర్చుకున్న గొప్ప విలువిద్య కారుడని, గురువు ద్రోణాచార్యుడికి బొటనవేలు ఇచ్చి చరిత్రలో నిలిచిన గొప్ప త్యాగధనుడని ఉన్నారు. శ్రద్ధ పెడితే ఏదైనా సాధించ వచ్చునని నిరూపించాడని, ఆయన జీవితం ఆదర్శ నీయమని అన్నారు. అణగారిపోతున్న ఎరుకల గిరిజనులంతా ఏకతాటిపై నిలబడినప్పుడే సమాజంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగగలరని అన్నారు. నిరక్షరాస్యత వల్లనే ఎరుకల కులస్తుల అభివృద్ధికి నోచుకోవడం లేదని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా చైతన్యవంతులు కావాలని ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు కేటి తిరుపతయ్య, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, బళ్ళారి నాగేశ్వర్, పిరిగే మల్లేష్, పూజారి వెంకటయ్య, పోల శ్రీనివాసులు, పర్వతాలు వెంకటయ్య, నరసింహులు విజయలక్ష్మి,రాజు,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి మహోత్సవం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో తెలంగాణ రబీన్ హుడ్ శ్రీ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెత్తందారులకు,నిజాంనిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బందూక్ ఎత్తి బహుజనుల పక్షాన పోరాటం చేసిన ఉద్యమవీరుడు,భూస్వాముల ఆటకట్టించి పేదల ఆకలి తీర్చిన మనసున్న రారాజు పోరాటాలతెలంగాణకు అద్యుడు తెలంగాణ రాబిన్ హుడ్ దక్షిణ భారత దేశంలో రెండు కోట్ల పైచిలుకు జనాభా కలిగిన ముదిరాజ్ ల ముద్దుబిడ్డ పండుగ సాయన్న అని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంద బాల నరసింహులు ఉపాధ్యక్షులు ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు, శంకరయ్య సీనియర్ పాత్రికేయులు, నీరటి రామచంద్రయ్య మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ధన్వాడ మాజీ అధ్యక్షులు, టప్ప భాస్కర్ ఎఫ్ సి ఎస్ మాజీ కార్యదర్శి, తాజోద్దీన్, ఇక్బాల్ ఖాన్, అజీముద్దిన్, జుట్ల సుదర్శన్ గౌడ్, నీరటి శ్రీనివాస్ నాయుడు, సంద రాజు, సంద లక్ష్మయ్య, నీరటి ఉషనయ్య, ఉట్కూరు చంద్రయ్య, గంజి రాజు, నీరటి శివకుమార్, మూలింటి ఆంజనేయులు, గువ్వలపల్లి శ్రీనివాసులు, మాధవరెడ్డి, దండు లక్ష్మయ్య, నీరటి విష్ణ సంద శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో పదోన్నతుల ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమం



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మంగళవారం సాయంత్రం జరిగిన ఉపాధ్యాయ పదోన్నతి అభినందన ఆత్మీయ సన్మాన మహోత్సవము పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నందు ఘనంగా నిర్వహించారు. అందుకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానించి వారు అందించిన సేవలను గుర్తుచేస్తూ అభినందనలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్ లో పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా పతంజలి యోగ సమితి అధ్యక్షులు సురేష్, విజయకుమార్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా కౌన్సిలర్ శిరీష, బలివీరు, గోపాల్, బాలప్ప, వెంకటేశ్వర్లు, రఘు, బాలాజీ, సుదర్శన్, యశ్వంత్ అలాగే ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్వుడి ఆశయాలను కొనసాగిస్తాం : మండల ఎరుకల సంఘం అధ్యక్షులు యాదగిరి నాగరాజు



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంతో పాటు, జటప్రోలు గ్రామంలో బుధవారం మండల ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జన్మదిన వేడుకలకు సంఘం వారి పిలుపు మేరకు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎస్కే కాజా, మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోత్కూరి నాగిరెడ్డి, గ్రామ పెద్దలు హాజరయ్యారు. అనంతరం ఏకలవ్య సంఘం జెండాను మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి ఎగరవేశారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ఎస్కే కాజా కేక్ కట్ చేశారు, సంఘం వారు హాజరైన అక్కడున్న పెద్దలుచే కొబ్బరికాయలు కొట్టించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఎరుకల సంఘం నాయకులు మాట్లాడుతూ, మాకు స్ఫూర్తి అయిన ఏకలవ్య జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకుంటామని.మా ఎరుకలి సంఘం కులానికి జరుగుతున్న అన్యాయాలపై మేము నిరంతరం పోరాడుతూ ప్రభుత్వం గిరిజన పట్ల చిన్నచూపు చూడకుండా మాకు రావాల్సిన సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, భూములు ఇతర సంక్షేమ పథకాలన్నీ మా ఎరుకలు సంఘం కుటుంబ సభ్యులకు అందే విధంగా కృషి చేస్తామని వాళ్ళ అన్నారు. ఈ కార్యక్రమంలో, పెంట్లవెల్లి మండలం ఎరుకల ఏకలవ్య సంఘం అధ్యక్షులు యాదగిరి నాగరాజు, జనరల్ సెక్రెటరీ కోన్ రెడ్డి బాలచంద్రుడు, కోశాధికారి శ్రీనివాసులు, బాలచంద్రి, పెద్ద నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ క్లస్టర్ లలో ఉన్న రైతు వేదికలో రైతులు అందరూ హాజరై రుణమాఫీ సంబరాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు గ్రామ గ్రామాన ఉన్న రైతులు నేడు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరుకావాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ మంత్రివర్యులు మాజీ మంత్రి పుట్టపగా వర్ధంతి : పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్** : గాంధీయవాది మాజీ మంత్రివర్యులు పుట్టపాగ మహేంద్ర నాథ్ వర్ధంతి సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద పుట్టపాక మహేంద్ర నగర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల ప్రాంత అభివృద్ధి ప్రభుత్వ అతిథి, గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, అడవి ప్రాంతంలో రోడ్ల ఏర్పాట్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు పుట్టపాక అని కొనియాడారు ఉమ్మడి రాష్ట్రంలో నడపల ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి



**నవాబ్ పేట మేజర్ న్యూస్** : యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచం ద్రయ్య అన్నారు.బుదవారం మండల కేంద్రములో ఏపీజీవీబీ బ్యాంక్ ఎదురుగా నూతన హెూటల్ ను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత ప్రైవేటు రంగంలో కూడా ఆర్థిక పరమైన అభివృద్ధి చెందుతున్నారని మారుతున్న సామాజిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని సామాజిక వనరులకు ఆధారంగా ముందుకు సాగాలి అని హెూటల్ నిర్వాహకుడు గోపాల్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోమాల లింగం ముదిరాజ్, కోట్ల రాజేష్ రాజశేఖర్ నీల్య నాయక్ భాస్కర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసిని అందచేసిన కాంగ్రెస్ నాయకులు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన మాల తిక్కయ్య కూతురు వనజ బ్రెయిన్ స్ట్రోక్ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది .అట్టి విషయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీఎం తో మాట్లాడి ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. సంపత్ కుమార్ కి వనజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రామాపురం జగన్ గౌడ్. కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఎనుముల నాగరాజ్. ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మానందరెడ్డి, పచ్చర్ల కుమార్, రామపురం గ్రామస్తులు నాగరాజు, రవి, రంగన్న. మునిస్వామి, ఆంజనేయులు. హెచ్ పెద్ద ఏసు, రంగన్న, బొంకూర్ రాధమ్మ, మద్దిలేటి, రాముడు, రాంబాబు, నారాయణ, మనోజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోరు బావి తవ్వడానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మంగళవారం రాత్రి మండలకేంద్రంలోని ఎస్సి కాలనిలో బోరు తవ్వించగా పుష్కలంగా నీరు రావడంతో హర్షం వ్యక్తం చేశారు. కోరిన వెంటనే ఎమ్మెల్యే బోరు బావి తవ్వడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్ అన్నారు. బోరు బావి తవ్వడానికి సహకరించిన మాజీ సర్పంచ్– మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ సభ్యులు రవి వాల్మీకి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలె గణేష్, దయాకర్, ఆదినారాయణ, ఎస్సి కాలనీ ప్రజలు, డీ ఎన్ ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకున్న భక్తులు

**- హిందూ సంఘాలు పోరాటం చేసి సాధించిన ఘనత లొద్ది మల్లన్న దర్శనం**





**అచ్చంపేట మేజర్ న్యూస్** : తొలి ఏకాదశి పండుగ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అటవీ ప్రాంతంలో వెలిసిన లొద్దిలో వెలసిన మల్లయ్య స్వామిని దర్శించుకోవడానికి రెండు రోజుల క్రితం అనుమతినిచ్చిన ఫారెస్ట్ అధికారులు. బుధవారం శ్రీశైలం రోడ్డు ద్వారా లొద్దికి వెళ్లే మార్గంలో భక్తులను అడ్డుకోవడంతో హైందవ సంఘాలు ఆగ్రహం వెలిబుచ్చాయి. అంతేగాక అప్పటికప్పుడు రహదారిపైకి ఆందోళన చేబట్టారు. ఈ ఆందోళనలలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో పెద్దపెట్టున నినాదాలు చేస్తూ దారిపై కూర్చున్నారు. అంతేగాక రెండు రోజుల క్రితం డీఎఫ్ఓ కార్యాలయంలో హైందవ సంఘాలకు మరియు ఫోన్లో స్థానిక ఎమ్మెల్యేకి ఇచ్చిన అనుమతి బేఖాతర్ చేస్తూ భక్తులు లొద్ది మల్లయ్య స్వామిని దర్శించుకోకుండా అడ్డుకోవడమేమిట వారు ప్రశ్నించారు. దీనితో అధికారులు డి.ఎఫ్.ఓ తో మరియు స్థానిక ఎమ్మెల్యేతో ఫోన్లో మాట్లాడిన తరువాత అనుమతి నివ్వడంతో హిందూ సంఘాలు లొద్ది సందర్శనానికి బయలు దేరారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మండికారి బాలాజీ గంగిశెట్టి నాగరాజులు మాట్లాడుతూ హిందువుల మనోభావాలతో ఇలా ఆటలాడు కోవటమేమిటని ప్రశ్నించారు. ఒకపక్క అనుమతులిచ్చి మరోవైపు సిబ్బందితో అడ్డుకోవడమేమిటని ప్రశ్నించారు. కేవలం హిందూ వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇంకెప్పుడు కూడా హిందువులను ఇలా ఇబ్బందులకు గురి చేయవద్దని డిమాండ్ చేశారు. పండగ పూట మా దేవుడిని దర్శించుకోవాలంటే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలా అని ప్రశ్నించారు. దాదాపు పదివేల మందిని భక్తులు ప్రతిమలను దర్శనం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్ నోముల శంకర్ గౌడ్ , పదర రాము ,నవీన్ ,నరేష్ తో పాటు చాలామంది హిందువులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వ కృషి అభినందనీయం

**- సభకు హాజరుకానున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి**

**- ఉపాధ్యాయ ఉద్యమ నేత గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి - పీఆర్టియుటిజి**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బుధవారం పట్టణకేంద్రంలోని ఎన్ఆర్ గ్రాండ్ హెూటల్లో పిఆర్టియు టిజి ఉపాధ్యాయ సంఘం పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు వైశాం బాబు మాట్లాడుతూ, ప్రభుత్వానికి కృతజ్ఞత సభను ఈ నెల 21న ఆదివారం ఉదయం 10.00 గం.లకు వేదిక అన్నపూర్ణ గార్డెన్స్, మహబూబ్‌నగర్ నందు ప్రభుత్వానికి కృతజ్ఞత సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాలిక వసతులు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభు త్వానికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. గత 10 సంవత్సరాలుగా పెండిం గులో ఉన్న పదోన్నతులు 6 సంవత్సరాల తర్వాత బదిలీలను కోర్టు అడ్డంకులను తొలగించి దిగ్విజయంగా పూర్తి చేసి ఎన్నో సంవత్సరాలుగా పండితులు, పీఈటీలు ఎదురుచూసిన ఉన్నతీకరణ పూర్తి చేసి పదోన్నతులు ఇచ్చిన సందర్భంగా, అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా మౌళిక సదుపాయాల కల్పన, ఉచిత విద్యుత్ సరఫరా వంటి వాటి ద్వారా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ లో నిద్రాహారాలు మాని అహెూరాత్రాలు కృషి చేసిన అధికారులకు ధన్యవాదములు తెలుపుతూ ఉపాధ్యాయ ఉద్యమనేత గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలోపి ఆర్టియు తెలంగాణ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నామన్నారు. అప్ గ్రేడేషన్ కానీ తెలుగు, హిందీ,పి ఈటీలకు కూడా న్యాయం చేస్తామని వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సోదర సంఘ బాద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాత్రికేయ సమావేశంలో మహబూబ్నగర్ జిల్లా పిఆర్టియుటిఎస్ అధ్యక్షులు వైశాం బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నాగిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమాకాంత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు మహేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతిసింగ్, జైపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు భీమ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి దండు రాఘవ, మహబూబ్ నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు శివానంద్, మనోహర్, నవాబుపేట మండల అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీశైలం, నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ : రాష్ట్ర అధికార ప్రతిదీ మాస్టర్ శిక్షావలి ఆచారి



**ఐజ మేజర్ న్యూస్** : ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాట నిలబెట్టుటకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేపటినుండి అనగా జులై 18 తారీకు నుండి ఆగస్టు 15 లోపు పూర్తిస్థాయిలో రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టింది రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి పేర్కొన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ చేయలేని విధంగా ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్ల తో రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. రెండు పర్యాయాలు పది సంవత్సరాలుగా ప్రభుత్వంలో ఉన్న టిఆర్ఎస్ 28 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతుల ఉసురు పోసుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల్లోనే 31 వేల కోట్ల రుణమాఫీ తో రైతుల రుణం తీర్చుకుందన్నారు. రైతుల అభివృద్ధిని కోరి రైతు సుస్థిరతకై నిజమైన రైతుకు ఏలాంటి ఆంక్షలు లేకుండా పాసుబుక్కు గలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందన్నారు. ప్రతిపక్షమైన బిజెపిని విమర్శిస్తూ.. బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కు 18 నియమ నిబంధనలు పెడితే తప్పు కాదు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీకి చూపిన మార్గదర్శకాలను తప్పు పట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాణిమ్మ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దిలేటి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాలి రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సురేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, మహిళా అధ్యక్షురాలు సులోచనమ్మ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, మేకల నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు పాండురంగ, బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బసవరాజు ,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు షాలు ,నాయకులు రవీందర్, ఉప్పల క్యాంపు మహేష్, తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు పండుగ సాయన్న జయంతి వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్:** బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గండీడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్,ప్రధాన కార్యదర్శి కేశవులు అన్నారు. బుధవారం గండీడ్ మండల కేంద్రంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోయిని గోపాల్, ప్రధాన కార్యదర్శి కేశవులు,బంటు నర్సప్ప, గిరమోని అంజిలయ్య,మాజీ ఎంపిటిసి బాలయ్య, రామచంద్రారెడ్డి, ఉషన్న, గిరమోని వెంకటయ్య, దోమ వెంకటేష్, కోస్గి హనుమంతు,శ్రీను, మల్కయ్య,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత: ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువు లేకపోయినా అర్జునుడికి సమఉజ్జీగా ఆయన విలువిద్యలో రాణించారని, పట్టుదల కలిగి, మంచి సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధ్యమే అని ఆనాడే ఆయన చాటి చెప్పారని ఆయన తెలిపారు. వారి జీవితమే నేటి భారతీయులకు స్ఫూర్తి కావాలని ఆయన కోరారు. మంచి చదువులు మనకు గౌరవాన్ని పెంచుతాయని, ఎవరు కూడా చదువును నిర్లక్ష్యం చేయరాదనీ, రాజ్యాంగం ఇచ్చిన హక్కు ద్వారా మనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి అని వాటన్నింటినీ ఈ ఏకలవ్యుడి స్ఫూర్తితో అందరూ ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, బాలయ్య, సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సత్తూరు చంద్రకుమార్ గౌడ్ సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, పొన్నకల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడు రామకృష్ణారెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్తకాపు రామకృష్ణారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపికయ్యారు. బుధవారం జిల్లా కేంద్రం సమీపంలోని చిట్యాల శివారులో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా రామకృష్ణారెడ్డి , డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా పెద్దమందడి తాజా మాజీ ఎంపీపీ తమ్మలి రఘు ప్రసాద్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై తమ గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డిని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రామకృష్ణారెడ్డిని మాజీ ఎంపీపీ తమ్మలి రఘు ప్రసాద్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు. మునుముందు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన మాజీ సర్పంచ్ జయంతి



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్‌గా మోజర్ల గ్రామానికి చెందిన రామకృష్ణారెడ్డి లు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందరితండా తాజా మాజీ సర్పంచ్ జయంతి శంకర్ నాయక్ హాజరై చైర్మన్, వైస్ చైర్మన్ లను , డైరెక్టర్లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా నూతన పాలకవర్గం బాధ్యతలు నిర్వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె కోరారు.

## వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన చైర్మన్‌గా శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చైర్మన్ గా నియమింపబడ్డ శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా శ్రీనివాస్ గౌడ్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ అంబటి స్వామి, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు లు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీనివాస్ గౌడ్ కు పూల బొకె తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఉత్తమమైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు బీసీ వర్గాలకు సీట్లు దక్కేలా చేసిన ఘనత ఎమ్మెల్యే మేఘారెడ్డి దేనని దేవన్న నాయుడు అన్నారు.

# అభివృద్ధికి నోచుకోని అమ్రాబాద్ గ్రామం

**- కోతుల బెడద, డిగ్రీ కళాశాల రోడ్డు కోరింద పొదలతో అల్లుకున్న పట్టించుకోని అధికారులు**







**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ గ్రామం మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి జరగక కొన్ని సంవత్సరాలు గడుస్తున్నాయి అమ్రాబాద్ మెయిన్ రోడ్ లో టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు వేసిన రోడ్లు తప్ప ఇంతవరకు ఆ రోడ్లు ఎలా ఉన్నాయి అని పట్టించుకునే నాథుడు లేకుండా పోయిన వర్షం పడితే రోడ్లన్నీ గుంతల మయం డ్రైనేజీ సరిగ్గా రోడ్లపైకి నీళ్లు రావడం మురికి కాలువలు తీయక ఏళ్లు గడుస్తున్నాయి అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోవాలి అంటే విద్యార్థులకు భయభ్రాంతులకు గురి అవుతున్నారు ఎందుకంటే అక్కడ కోరిందపదలు అల్లుకుని ఉన్నాయి ఆడపిల్లలు కాలేజీకి వెళ్ళాలి అంటే ఎలా వెళ్తారు దీనిపైన చెప్పిన పట్టించుకోవడం లేదు కనీసం ప్రభుత్వం చేయవచ్చు అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారు పనులు అమ్రాబాద్ మేజర్ గ్రామపంచాయతీలోనే ఇలాఅభివృద్ధికి నోచుకోకపోతే ఇంకా ఎక్కడ అభివృద్ధి జరుగుతుంది కూడా అమ్రాబాద్ లో ప్రధాన సమస్య కోతుల బెడద చిన్న పిల్లలు స్కూల్కు వెళ్లాలంటే వాళ్లను ఎక్కడ కలుస్తాయో తెలియకుండా పోయింది కోతులను నివారించాలని ఎమ్మార్వోలకు ఎంపీడీవోలకు ఫారెస్ట్ అధికారులకు విన్నపించుకున్న పట్టించుకోవడంలేదని హాస్టల్లో ఉన్నటువంటి పిల్లలు మధ్యాహ్నం భోజనం టైం లో సాయంత్రం భోజనం టైం లో వాళ్లు కూర్చుని తినాలంటే భయపడుతున్నారు మరి ఏ అధికారి పట్టించుకుంటాడు అమ్రాబాద్ చుట్టుపక్కల గ్రామాల గోసను ఎవరు పట్టించుకుంటారు అమ్రాబాద్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ముందు ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉన్నది అది ఎప్పుడు పూలుతుందో ఎవరికి తెలియదు దాన్ని డిస్మెంటల్ చేయమని గత ప్రభుత్వంలో కూడా చెప్పడం జరిగింది

## వ్యాపార సముదాయాలు పట్టణాభివృద్ధికి అలంకారప్రాయంగా నిలుస్తాయి

**- చందన బ్రదర్స్ వ్యాపార సముదాయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**





**వనపర్తిప్రతినిధి, మేజర్‌న్యూస్:** అభివృద్ధి చెందుతున్న పట్టణాలకు వ్యాపార సముదాయాలు అలంకారప్రాయంగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన చందన బ్రదర్స్ వారి జ్యువెలరీ, వస్త్ర మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం మొదటి నుంచి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత గాంచిందని , ఇలాంటి పట్టణంలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని చందన బ్రదర్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. వ్యాపార సముదాయంలోను స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యటకుల కోసం బృందావనం గార్డెన్ పార్క్ నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పర్యటనలో భాగంగా జూరాల ప్రాజెక్టుకు సమీపంలో నిర్మాణం అవుతున్న బృందావనం గార్డెన్ నిర్మాణపు పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కు వివిధ ప్రాంతాల నుండి ప్రాజెక్టును నీటి ప్రవాహం చూడడానికి పర్యాటకులు చాలామంది జూరాల ప్రాజెక్టుకు వస్తూ ఉంటారు. వారికి హల్లాదకరమైన ప్రదేశం ఉండే విధంగా ఈ ప్రాంతంలో ఒక పర్యాటక కేంద్రంగా మార్చే విధంగా బృందావనం పార్కును ఏర్పాటు చేయడం జరుగుతుంది. 15 కోట్లతో ఈ పార్కు నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. ఇటీవల సీఎం గారిని కలిసినప్పుడు బృందావనం గార్డెన్ పార్కు నిర్మాణానికి కూడా ఇంకా 10 కోట్లు నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.వివిధ రాష్ట్రాల నుండి వచ్చే పర్యాటకులకు అన్ని హంగులతో సరికొత్త గా బృందావనం పార్కును ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది భవిష్యత్తులో ఇక్కడ మంచి ఒక పార్కు, హొటల్స్, అన్ని హంగులతో కలిగే విధంగా నూతన నిర్మాణాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాం రెడ్డి, శివారెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ గౌడ్, కృష్ణ , పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన అఖిల పక్ష ఐక్యవేదిక నాయకులు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన బండారు శ్రీనివాస్ గౌడ్ ను అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండారు శ్రీనివాస్ గౌడ్ అంచలంచెలుగా ఎదుగుతూ మున్సిపల్ కౌన్సిలర్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్,పీసీసీ మెంబర్ గా సేవలు అందించిన బీసీ బిడ్డకు ఈ పదవి రావడం సబాబేనని , ఇక ముందు నామినేటెడ్ పదవులు అన్ని కష్టపడి పని చేసిన బీసీలకు ఇవ్వాలని ఆయన పాలకులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అద్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్ బ్రహ్మచారి,టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, వనపర్తి గద్దర్ రాజారాం ప్రకాష్, నాయకులు శ్రీరంగాపూర్ రాజు, శివకుమార్, మాలపల్లి రామన్ గౌడ్, జగన్ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## కంసాన్‌పల్లి వత్తుగుండ్ల గ్రామ రైతులు నేడు రుణమాఫీ సంబరాల్లో పాల్గొనాలి - ఏఈఓ గోపాల్

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం రైతు ఋణ మాఫీ గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు అమలు చేయనున్నట్లు మండల వ్యవసాయ విస్తరణ అధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ మూడు గంటలకు ఒక లక్ష లోపు పంట ఋణాలు ఉన్న రైతులకు నేరుగా అకౌంట్ లోకి డబ్బులు జమకానున్నాయని వారు అన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రైతులతో ముఖా ముఖి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని రైతులు బాపన్ పల్లి రైతు వేదిక దగ్గర రైతులు పాల్గొనాలని సూచించారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి



**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో ఎరుకలి సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బుధవారం పట్టణంలోని కర్ని రోడ్ లో నియోజవర్గ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుడి చిత్రపటానికి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... ఏకలవ్యుడి త్యాగనిరతి ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ మొగులప్ప ,అధ్యక్షులు రుద్రసముద్రం వెంకటయ్య, కర్ని వెంకటప్ప, డీసీఎం మొగులప్ప,నాగరాజు, లారెన్స్, మాగనూర్ మండలం అధ్యక్షులు భీమేష్, ఆశప్ప, కృష్ణ మండలం అధ్యక్షులు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతురుణమాఫీ సంబరాలు

**కృష్ణ మేజర్ న్యూస్ :** రైతుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం నేపథ్యంలో మండల పరిధిలోని ముడుమాల్ రైతు వేదిక భవనంలో నేడు గురువారం రైతు రుణమాఫీ సంబరాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 3 గంటలకు రూణమాఫీ ని నేరుగా రైతుల ఖాతాలో లక్ష రూపాయల లోపు రూణ మాఫి ప్రారంభించి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని తెలిపారు. కావున లబ్ధిదారులు, రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## నేడు రైతు వేదికల్లో రైతులు రుణమాఫీ సంబరాల్లో పాల్గొనాలి

### - ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ

**మద్దూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం రైతు ఋణ మాఫీ గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు అమలు చేయనున్నట్లు ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు గంటలకు ఒక లక్ష లోపు పంట ఋణాలు రైతులకు నేరుగా కాతాల లోకి డబ్బులు జమ కానున్నాయని అన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రైతులతో ముఖా ముఖి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతారని,మద్దూరు మండలం రైతులు బింపూర్ రైతు వేదిక దగ్గరకు రావాలని ,అలాగే, కొత్తపల్లి మండల రైతులు లింగల్ చెడ్ రైతు వేదిక దగ్గరకు రావాలన్నారు.

## గట్టు సత్యనారాయణను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ కు హైదరాబాదులో గుండె సర్జరీ అయిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య వారి స్వగృహంలో పరామర్శించి,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట గట్టు కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కోలాహలంగా ప్రమాణ స్వీకారం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం కోలాహలంగా సాగింది. నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం శోభాయమానంగా సాగింది. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమించబడిన ఆగుపోగు సురేష్ బుధవారం ఉదయం దళితవాడలోని కర్రెమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలనీ పెద్దలతో కలిసి అంబేద్కర్ చౌరస్తాకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆగుపోగు సురేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ బాపనపల్లి వెంకటేష్, కాలనీ వాసులు ద్యారపోగు యాకోబు, గంధం బుచ్చన్న, గడ్డం కృష్ణయ్య, గజ్జల రాజు, విశ్వం బాబు, బంకలి ఆంజనేయులు, సామెల్, కోయిలకొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

### - కాంగ్రెస్ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికై కృషి చేస్తుందని, వ్యవసాయ రంగానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ అన్నారు. బుధవారం ఈ మేరకు రమేష్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ.... రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల అప్పుల్లో కురుకున్న రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా రమేష్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీతో పాటు ఒక్కొక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. ఈ రుణమాఫీని పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రం సమీపంలోని రైతు వేదిక వద్ద రైతులు సంబరాలు జరుపుకునేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని.. సాయంత్రం వేళలో నిర్వహించే ఈ సంబరాల్లో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా గోనెల రమేష్ విజ్ఞప్తి చేశారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహరం వేడుకలు

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మతసామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ నిలుస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మొహర్రం పండుగను పురస్కరించుకొని మాజీ జడ్పిటిసి గొల్ల వెంకటయ్య పీర్లగుట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుట్టపై ఉన్న పీర్లకు ఆయన దట్టి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## శెట్టి అగ్రహారం లో అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు చెయ్యాలి

### - ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల మండలం చెనుగొనిపల్లి గ్రామ పరిధిలో ఆమ్లెట్ గ్రామమైన శెట్టి అగ్రహారం లో దాదాపు 400 నుండి 500 మధ్య జనాభా ఉన్నదని అంగన్ వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. చేనుగొనిపల్లి గ్రామానికి దాదాపు1.5 కి.మి దూరంలో ఉన్న గ్రామంలో చిన్న పిల్లలు, గర్భిణి స్త్రీలు, కిశోర బాలికలకు ప్రభుత్వం తరపున అందించే పోషక పదార్థాలు, పిండి పదార్థాలు సరిగ్గా అందడం లేదన్నారు. చెనుగొనిపల్లి గ్రామానికి వచ్చి తీసుకునే సదుపాయం, రవాణా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. చెనుగొనిపల్లి గ్రామంలో రెండు కేంద్రాలు ఉన్నాయని, శెట్టి అగ్రహారం లో కూడా మరో అంగన్ వాడీ కేంద్రం ను ఏర్పాటు చేసి వారికి సకాలంలో పౌష్టిక ఆహారం అందించేందుకు కృషి చెయ్యాలని ఎమ్మెల్యేను వారు కోరారు.

## ఉద్యోగులకు బకాయిపడిన డి.ఏలను తక్షణమే చెల్లించాలి

### - ఏ.ఐ.ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్స్‌కు బకాయి పడ్డ డిఏలను ఒకే విడతలో చెల్లిస్తామని ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో పేర్కొన్నారని ఏ.ఐ.ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటై దాదాపుగా ఏడు నెలలు గడుస్తున్న, నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ కరువు భత్యాన్ని) లను చెల్లించకపోవడం వలన (నేటి వరకు చెల్లించవలసిన డి.ఎ 14.56% అని ఆ లెక్కన) నెలకు రూ.50 వేలు బేసిక్ ఉండే ఉద్యోగికి ఏడు వేల రెండు వందల పైచీలకు నష్టము ప్రతినెల వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము తమ పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,పెన్షనర్లకు నేటి వరకు ఐదు డి.ఏలను చెల్లించవలసి ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఐదు డిఏ బకాయిలను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎం, ఈ ,ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సివిన్ కుమారు, వనపర్తి జిల్లా పెన్షనర్ల అధ్యక్షులు గోర్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భాంధవుడు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట నినెలబెట్టుకొని రైతు భాంధవుడు అయ్యారని కాంగ్రెస్ పార్టీ మత్స్యకారులు సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల రాజేష్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నెముకగా ఉంటుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కళ్ళలో ఆనందం చూస్తున్నామని,ఇక నుండి రైతులకు వ్యవసాయ రంగానికి అనేక రకాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.నేడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలమేరకు సంబంధించిన క్లస్టర్ లలో రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు జరుపుకోనేందుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రుణమాఫీ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
## - వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికల్లో రైతులతో మాట్లాడనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ మొదటి దిశలో 1 లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాలో జమ కానున్న సందర్భంగా ఈ నెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 రైతు వేదికల్లో సాయంత్రం 4 గంటలకు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్, రుణమాఫీ సంబరాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గురువారం ఈనెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేయనున్న సందర్భంగా గురువారం సాయంత్రంలోగా అర్హులైన 46780 మంది రైతుల రుణఖాతాల్లో 1 లక్ష రూపాయల డబ్బులు ఈనెల 18వ తేదీ గురువారం నుండి రానున్న వారం రోజుల వ్యవధిలో జమ కానున్నాయని కలెక్టర్ తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో హాజరైన రైతులతో హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడుతారని, జిల్లాలోని ప్రతి రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రైతురుణమాఫీ వేడుకలకు జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా నియోజకవర్గాల రైతు వేదికల్లో హాజరుకానున్నట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

# వాహనం ఢీకోని గుర్తుతెలియని వ్యక్తి మృతి



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** వాహనం ఢీకోని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన అచ్చంపేట మండలంలోని హాజిపుర్ గ్రామంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే బుదవారం ఉదయం సుమారు మూడు గంటల ప్రాంతంలో గ్రామంలోని పెట్రోల్ బంక్ సమీపంలో వాహనం ఢీకోని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడిని అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు మృతుడీనీ గుర్తు పట్టిన వ్యక్తులు అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పీర్ల అలాయిలో పడిన వ్యక్తికి గాయాలు



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గణపురం గ్రామంలో బుదవారం ఉదయం పీర్ల ముందు ఆడుతుండగా కానుగుల వెంకటయ్య అనే వ్యక్తి కాలుజారి అలాయిలో పడి గాయాల పాలై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు చికిత్స పొందుతున్న వెంకటయ్యను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.

# దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** పాత కక్షలు మనసులో పెట్టుకొని రాయితో దాడి చేయగా కన్నుకు గాయాలని బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరి ప్రసాద్ తెలిపారు వివరాలు మేరకు ఇలా ఉన్నాయి గోపాల్పేట మండల కేంద్రంలోని రేకుల గడ్డ కాలనీ కి చెందిన మందడి కోటయ్య మంగళవారం సాయంత్రం ఉంద్యాల శ్రీరాములు అనే వ్యక్తి పాత కక్షలు మనసులో పెట్టుకొని తనఇంటి సమీపంలో ఉన్న రాయితో దాడి చేయగా ఎడమ కన్నుపై రక్త గాయాలు అయ్యాయని బాధితుడు బుధవారం రోజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పండుగ సాయన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లింది మేమే

## - సాయన్న సమాధిని కట్టించాం - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పండుగ సాయన్న చరిత్రని వక్రీకరించారని,బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన చరిత్రని ప్రజల్లోకి తీసుకెళ్లామని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హన్వాడ మండల కేంద్రంలోని పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న సమాధిని పట్టించుకోలేదాని ,నేను ఎమ్మెల్యే ఐన తరువాత అక్కడ సమాధిని నిర్మాణం చేయించాను ఆయన పేర్కొన్నారు. పండుగ సాయన్న గురించి బెక్కం జనార్దన్ రాసిన పుస్తకం ను రాష్ట్ర స్థాయిలో విడుదల చేశామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా మా ప్రభుత్వం ఆదుకుందన్నారు. కొందరు రాజకీయంగా ఎదుర్కొనలేక కొన్ని శక్తులు విడగొట్టాలని చూస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలతో పాటు ముదిరాజులకు విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల వారిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎర్ర సత్యం అన్న పై కూడా తప్పుడు ప్రచారం చేశారు అని పేర్కొన్నారు. నా హయాంలో ముదిరాజ్ భవన్ కి రూ 3 కోట్ల నిధులు ఇచ్చామని దాంతో పనులు కూడా ప్రారంభం అయి మధ్యలో నిలిచిపోయాయని అన్నారు. వీరన్న పేట లో కోటి తో ముదిరాజ్ భవన్ నిర్మాణం తో పాటు పాతపాలమూరు లో ముదిరాజ్ భవన్ నిర్మాణం చేశానని తెలిపారు అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మాణము చేశామని బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసం పని చేసినట్లు తెలిపారు. మనలో మన ఐక్యత విడగొట్టేందుకు ప్రయత్నిస్తారు.. అవేం పట్టించుకోవద్దు అని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పండగ సాయన్న జన్మదిన వేడుకలు











**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగల సాయన్న జన్మదిన వేడుకలు పట్టణ ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని పోచమ్మ ఆలయం దగ్గర ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తుడుంశ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముదిరాజులను డి గ్రూప్ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని మరియు 1000కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముదిరాజులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శాసనసభలో మక్తల్ నుండి ఎన్నికైన వాకిటి శ్రీహరికి ముదిరాజుకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు. పట్టణంలో పండగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొవలని ముదిరాజ్ సంఘం నాయకులు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు సామల వెంకట్ ప్రసాద్,మాస్టర్ శ్రీనివాస్,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

**పెత్తందారు వ్యవస్థను రూపు మార్చిన ధైర్యశాలి పండుగ సాయన్న**

***– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్***

**మహబుబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేసి ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇండ్లపై పడి గోదాములను పలగొట్టి ధాన్యం బస్తాలను బయటికి తెచ్చి పేదలకు పంచిపెట్టిన సాయన్న పెత్తందారు వ్యవస్థను రూపుమార్చిన ధైర్యశీలి పండుగ సాయన్న అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. బుధవారం పండుగ సాయన్న జన్మదిన సంధ్భంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ లో గల ఆ మహనీయుని విగ్రహానికి పూల మాలలు వేసి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకుడు ఆశన్న ముదిరాజ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో-కన్వీనర్ సవారి సత్యం, కుల సంఘ నాయకులు యాంకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

***పేదల ఆరాధ్య దైవం పండుగ సాయన్న***

***మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం ముదిరాజ్***

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** త్యాగం లేనిదే బతుకు లేదని అందుకే త్యాగాలకు వెనుదీయని పోరాట చరిత్రగా నిలిచాడు పండుగ సాయన్న అని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పోమాల లింగం ముదిరాజ్ అన్నారు. బుదవారం మండల కేంద్రములోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోట్ల రాజేష్ ముదిరాజ్ పుట్టి ఆంజనేయులు భీమయ్య ముదిరాజ్ ముదిరాజ్ చిర్ప సత్య నారాయణ ముదిరాజ్ భూపాల్ రెడ్డి దేవని ఆనంద్ ముదిరాజ్ శివ కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్ :** చరిత్ర మరిచిన వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్, బహుజన పక్షపాతి పండుగ సాయన్న జయంతి వేడుకలను బుధవారం మఖ్తల్ పట్టణంలోని ముదిరాజ్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ పెద్దలు పండుగ సాయన్న చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలానికి చెందిన పండుగ సాయన్న అణగారిన వర్గాల కోసం పోరాడారని తెలిపారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, పేద ప్రజలకు సంపదను పంచి పెట్టాడని ముదిరాజ్ నాయకులు అన్నారు . రజాకార్లు, దోపిడీ దారులను గడగడలాడించిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని కొనియాడారు. కుట్రలు, కుతంత్రాలు చేసి పండుగ సాయన్నను హతమారిస్తే... వేలాది గా ప్రజలు తరలివచ్చి దోపిడీదారులను సామూహికంగా హతమార్చారని తెలిపారు. ఇప్పటికీ పల్లెల్లో పండుగ సాయన్న వీరోచిత గాథలు పాటల రూపంలో సజీవంగా ఉన్నాయని అన్నారు. మఖ్తల్ పట్టణంలో అతి త్వరలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని ముదిరాజ్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నేతలు బి.నర్సిములు, వాకిటి అంజయ్య ఆచారి, డాక్టర్ శ్రీరామ్, తిరుపతి నర్సిములు, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి ఆంజనేయులు, కర్ని గోపి, నర్సింహ మూర్తి, శ్రీనివాస్, వాకిటి శ్యామ్, మామిళ్ల పృథ్వీరాజ్, వాకిటి హన్మంతు, లొడ్డ అంజి, వాకిటి అశోక్, వాకిటి రమేష్, శ్యాం సుందర్, ఆనంద్, కల్లూరి గోవర్ధన్, వల్లంపల్లి మధు,వి. ప్రవీణ్, గురు, ఈసరి శ్రావణ్, రంకుల అంజి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

***పండుగ సాయన్న పుస్తక రచయిత బెక్కం జనార్ధన్ కు సన్మానం***

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న రచయిత బేక్కం జనార్ధన్ ను బుధవారం బీసీ మీద సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. బెక్కం జనార్ధన్ మాట్లాడుతూ, పండుగ సాయన్న చరిత్ర అనేది ఒక గొప్ప విరోచిత చరిత్ర అలాంటి మహానుభావుని జన్మనిచ్చిన తల్లిదండ్రులు మన పాలమూరు పులకించిందని అట్టి పుస్తకం నా అదృష్టమని వారు తెలియజేశారు .బీసీ మేధావుల సంఘం అధ్యక్షులు పాండురంగం మాట్లాడుతూ, బీసీ మేధావుల సంఘం ఉద్భవించడానికి ముఖ్య కారణం జనార్ధన్ అని వారి అడుగుజాడల్లో ముందుకు వెళ్తామని వారు తెలియజేశారు .బీసీ మేధావులు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ ,ఇలాంటి గొప్ప వారి చరిత్ర ఇంకా ఎన్నో రాయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంచందర్ జి, రూపవతి ,భాను ప్రతాప్, మల్లికార్జున్, అంజిరెడ్డి ,రాజేందర్ జి, చెన్నయ్య ,రవికుమార్, హరినాథ్ గౌడ్ ,మోహన్ చన్, రామ్మోహన్ పాల్గొన్నారు.

## తెగిపడిన కరెంట్ తీగల నుండి ప్రజల ప్రాణాలను కాపాడిన:వైస్ చైర్మన్



**ఐజ మేజర్ న్యూస్ :** అయిజ మునిసిపాలిటీ కేంద్రంలో గత సంవత్సర కాలం పెద్ద వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో భారీ వాహనాలకు మరి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నందున ఆ బ్రిడ్జి పూర్తయింతవరకు శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర దేవస్థాన వెనుక వాహనదారులు రవాణా సౌకర్యం కల్పించిన సంగతి తెలిసిందే, అయితే నేడు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం వెనుక విద్యుత్ స్తంభం నుండి విద్యుత్తు తీగలు తెగి రోడ్డుపై పడడంతో విషయం తెలిసి సంఘటన స్థలానికి అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు చేరుకొని ప్రజలు రాకుండా వాహనదారులను ఎక్కడికక్కడే ఆపి ప్రజల ప్రాణాలు కాపాడాడు విద్యుత్ తీగలలో విద్యుత్ సప్లై అవుతున్నడంతో విద్యుత్తు అధికారులకు సమాచారం ఇచ్చాడు వెంటనే విద్యుత్ తీగలు తెగిపడిన సంఘటన స్థలానికి చేరుకున్న లైన్మెన్ విద్యుత్తు సప్లై నిలిపివేశారు, ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాల నరసింహులు మాట్లాడుతూ వాహనదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా త్వరలో ఈ విద్యుత్తు సమస్యను తీర్చలని విద్యుత్తు లైన్మెన్కు, సూచించారు. అలాగే ఉన్నతాధికారులతో ఫోన్లో సంప్రదించి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశారు.

## త్యాగానికి ప్రతీక మొహర్రం

## ఖానాపూర్ లో ఘనంగా మొహర్రం వేడుకలు



రాజాపూర్, మేజర్ న్యూస్ : కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో మహ్మద్ ప్రవక్త మనుమడు ఇమాం హుస్సేన్ బలిదానాన్ని స్మరిస్తూ ముస్లింలలోని ఓ వర్గం ఏటా మొహర్రం వేడుకలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మాసాన్ని మొహర్రంగా పిలవడంతో పాటు పది రోజుల పాటు పవిత్ర దినాలుగా భావిస్తారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకల్లో హిందువులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈనెల 10వ తేదీన మొదలైన మొహర్రం వేడుకలు తొమ్మిది రోజులు పల్లె, పట్టణాల్లో పీర్లను ఉరేగించి పీర్ల కొట్టానికి చేర్చారు. రాత్రి వేళ పీర్ల కొట్టం ఎదుట అగ్నిగుండం ఏర్పాటు చేసి అలావ్ ఆడారు. పదో రోజున బుధవారం రాజాపూర్ మండల పరిధిలోని ఖానాపూర్ లో ఆషురా నిర్వహించారు. అనంతరం బెల్లం పానకం తయారు చేసి పంపిణీ చేశారు. పీర్లను తిరిగి ఊరేగించి చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో కులమతాలకతీతంగా ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మహ్మదీయుల ప్రధాన పర్వదినాల్లో మొహర్రం పండుగ ముఖ్య మైనది. హుస్సేన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోకతప్త హృద యంతో జరుపుకునే పం డుగే మొహ ర్రం అని చెప్పుకోవచ్చు.



కులమతాలకు అతీతంగా అందరూ ఈ పండుగను జరుపుకుంటారు. అరబిక్ క్యాలెండర్ ప్రకారం మొహర్రం నుంచి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. పండుగను పది రోజుల పాటు జరుపుతారు. పీర్ అంటే మహాత్ములు, ధర్మనిర్దేశకులు అని అర్థం. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వారికి చిహ్నంగా ఈ పండుగను జరుపుకుటారు. మొహర్రం నెలలో పది రోజుల పాటు అమరులను స్మరించుకుంటారు. మొహర్రం 10వ రోజు అషురాగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో బుధవారం రాజాపూర్ మండల కేంద్రంలోని సంత బజారులో గల పీర్ల మసీదు నుంచి పాత్యాలు, బెల్లం సమర్పించి ఊరేగింపుగా స్థానిక మసీదు సమీపంలో గల సలీం ఇంటి ముందు ఉన్న పీర్ల మసీదు వద్దకు తీసుకువెళ్లారు. ఈ మొహర్రం పండుగ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలిఏకాదశి పూజలు





















**లింగాల,మేజర్ న్యూస్:** తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని బుధవారం మండలంలోని గ్రామాలలోని అన్ని దేవాలయాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతోపూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలతో వివిధ శివాలయాలను దర్శించుకున్నారు. మండలకేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో మంగళ వాయిద్యాల మధ్య వేద పండితులు రామాచార్యులు సుదర్శనాచార్యుల మంత్రోచ్ఛారణల నడుమ సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.గ్రామ శివారులోని శివాలయంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించి సాయంత్రం ఉపవాస దీక్షలను భక్తులు విరమించారు.

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో బుధవారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు ఉదయం నుంచి పవిత్ర స్నానాల అనంతరం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండల కేంద్రంలోని హనుమాన్, శివాలయం, మార్కండేయ దేవాలయల ప్రాంగణంలో ఏకాదశి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. తొలి ఏకాదశి సందర్భంగా శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని బుధవారం నాడు సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు తొలి ఏకాదశి అనగా ఆషాడ శుద్ధ ఏకాదశి అనగా పెద్ద ఏకాదశి శయనేకాదశి అని అంటారు ఏకాదశి పర్వదిన రోజున ఉపవాసాలు ఉంటూ వైష్ణవ దేవాలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఈ సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో ఉదయము శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకములు అర్చనలు విశేషాలు అర్చన విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాలు నిర్వహించారు అదేవిధంగా మండల పరిధిలోని బుద్ధారం ఏకాదశి పర్వదిన సందర్భంగా గుండ్ల గట్టుకు భక్తులు స్వామివారి ని పల్లకిలో తీసుకెళ్లి పూజలు గావించారు అయితే ఏకాదశి మొహరం పండుగలు ఒకేరోజు రావడంతో ప్రజలు కొంత అసౌకర్యాలకు గురయ్యారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం వెంకటేశ్వర దేవాలయం, హనుమాన్ దేవాలయం, శివాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. వేకువ జామున నుండే ఆయా దేవాలయంలో ప్రాతకాల పూజలు నిర్వహించారు, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కల్వ మనోహర్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు, గీత పారాయణం చేశారు, అదేవిధంగా కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, పట్టణ ప్రజలు ఆయా దేవాలయాలలో పెద్ద సంఖ్యలో దర్శించుకుని మోక్కులు తీర్చుకున్నారు, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఆషాడక శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధ వారం కలియుగ ప్రత్యక్ష దైవమైన, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో వైకుంఠనాథునికి లక్ష పుష్పార్చన పూజలను వేద పండితులు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిపించారు. స్వామివారి ప్రధానాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ లక్ష పుష్పార్చన పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి వారి లక్ష పుష్పార్చన పూజలో భక్తులు పాల్గొని పునీతులయ్యారు.తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ కురుమూర్తి కొండకు భక్తులు తరలివచ్చారు స్వామివారి దర్శించుకున్న అనంతరం లక్ష పుష్పార్చన పూజలు పాల్గొన్నారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ కురుమన్న కొండకు నూతన దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.ఉపవాస దీక్షలు చేపట్టి మరుసటి రోజు ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించి ఉపవాస దీక్షలను విరమిస్తారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని స్థానిక ఆలయాల్లో భక్తులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్లు ప్రతాప్ రెడ్డి సురేందర్ రెడ్డి అర్చకులు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు బుధవారం తొలిఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయమే స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర శివాలయాల్లో శ్రీ గెల్వాలాంబ మాత శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు నియమనిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలంలో తొలి ఏకాదశి పండుగను ఈరోజు గ్రామ ప్రజలు అమరేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మహిళలు గ్రామ పెద్దలు యువకులు అందరూ పాల్గొన్నారు. అదేవిధంగా ఈరోజు పీర్ల పండగను మతసామరస్యాలకు ప్రత్యేకగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు మండలంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కేసిపోయాయి.

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో బుధవారం నాడు తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండి స్థానాల ను ఆచరించి భక్తిశ్రద్ధలతో శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ మొక్కలను తీర్చుకున్నారు, పదర, వంకేశ్వరం, మారడుగు, మద్దిమడుగు తదితర శివాలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి, ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు వీరయ్య శాస్త్రి భక్తులు పాల్గొన్నారు.

**చారకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండంలో ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు. మండలంలోని సిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ దేరం రామశర్మ. ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు సాముహిక సత్యనారయణస్వామి వ్రతాలు చేశారు. రాత్రికి ఆఖండ భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మేనేజరు నిరంజన్. ఆలయ ఆర్చకులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ, దేరం ఆనందశర్మ, దేరం కోదండరామ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**మేజర్ న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో తొలి ఏకాదశి సందర్భంగా అమరగిరి ప్రాంతంలోని అతి పురాతనమైన శివాలయాన్ని దర్శనానికి వెళ్లడానికి భక్తులకు ట్రాక్టర్లను ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సౌజన్యంతో మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు సహకారంతో వాహనాలు ఏర్పాటు చేయడం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఏలాంటి అవంతరియా సంఘటనలు జరగకుండా వాహనాలను జాగ్రత్త నడపాలని ట్రాక్టర్ డ్రైవర్స్ కు ,ఓనర్స్ కు సూచనలు చేశారు. అలాగే భక్తులు, మంత్రి జూపల్లి కృష్ణారావుకు, మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య నాగరాజు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు గుగ్గిల వెంకటయ్య ,రమేష్, మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మద్దెల రామదాసు సభ్యులు గడమండ్ల శ్రీనివాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
18 జూలై 2024

# భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహరం పండుగను హిందూ ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాలలోని పీర్ల చావడీలను రంగురంగుల లైట్లు జెండాలతో ముస్తాబు చేసి మిరమిట్లు గొలిపే దట్టీలు మల్లె పూలతో పీర్లను అలంకరించారు. కులమతాలకతీతంగా భక్తులు విచ్చేసి పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తప్పెట్ల దరువుల మధ్య భక్తులు వివిధ వేషధారణలతో యువకులు లయబద్ధంగా నృత్యాలు చేస్తుండగా మహిళలు బొడ్డెమ్మలాడుతూ సాంప్రదాయ రీతిలో మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పురవీధుల ఊరేగింపులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పీర్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**లింగాల, మేజర్ న్యూస్:** మతసామరస్యానికి ప్రతీకగా హిందువులు, మహమ్మదులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే మొహరం పండుగను మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వలసలకు వెళ్లిన గిరిజనులు తమ మొక్కుబడులను తీర్చుకోవడానికి స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలన్నీ కళకళలాడాయి. మిరుమిట్లు గొలిపే దట్టీలు,రంగురంగుల పూలతో అలంకరించిన పీర్లను తప్పెట్ల దరువుల మధ్య ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తుండగా కుల,మతాలకు అతీతంగా ప్రజలు ఊరేగింపులో పాల్గొని పీర్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. డప్పుల మోతల మధ్య భక్తులు లయబద్ధంగా నృత్యం చేస్తుండగా, మహిళలు బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ యువకులు కోలాటం మాడూతూ మోహరం వేడుకలను సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకున్నారు. కొంతమంది యువకులు వివిధ వేషాధారణలతో చేసిన నృత్యాలు ఎంతో అలరించాయి.

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గత ఐదు రోజులుగా పట్టణంలోని వివిధ పేర్ల చావడిల్లో పీర్లను ఉంచి కుల, మతాలకతీతంగా వేడుకలు జరుపుకునే బుధవారం నిమజ్జనం రోజున హిందూ, ముస్లింలు,కలసి పేర్లను అలైబలై ఆడిస్తూ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు పాల్గొని హిందూ ముస్లింలకు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐక్యతకు నిదర్శనమే పీర్ల పండుగ అని కులమాతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని, గ్రామాల్లో, పట్టణాల్లో, ఉత్సాహంగా యువత పాల్గొని ఉత్సవాల నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.

**దరూర్ మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని నెట్టెంపాడు గ్రామవాసులు భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను జరుపుకొన్నారు. ముస్లింలు ప్రత్యేకంగా ఉపవాసదీక్షలు చేపట్టారు.గ్రామము లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం పీర్లను పురువీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. పిల్లలు, పెద్దలు కోలాటాలు, ఆటపాటలతో దప్పుచప్పుళ్ల మధ్య పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యూవకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఐజ.మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని వల్లూరుపేట, మద్దిగుంట, కోట్ల వీధులలో పీర్లను మొహరం పండుగను కుల మతాలకు అతీతంగా అతి పెద్దగా ఈ పండుగ జరుపుకుంటారు, ఈ పీర్ల పండుగ సందర్భంగా వీధి వీధినా తిరుగుతూ పీర్లను ఊరేగింపుగా నిర్వహిస్తారు ఈ పీర్ల ఊరేగింపులో ఐజ పట్టణంలో భక్తులు పెద్దలు చిన్నారులు అనే తేడా లేకుండా భారీ ఎత్తున పాల్గొంటారు,, అలాగే ఈ ఊరేగింపులో భక్తులు ముజవార్లు పెద్దమనుషులు యువకులు పాల్గొంటారు,, ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఈ పీర్ల పండుగలో భక్తాదులు వచ్చి ఆ పేర్లను చూస్తూ ఆ పేర్లను దర్శించుకోవడం వల్ల పెద్దలకు చిన్నారులకు పుణ్యం లభిస్తుందని వారు అన్నారు,, ఈ పేర్ల పండుగలో హిందూ ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా అందరూ కలిసిమెలిసిగా జరుపుకునే పండుగ ఈ పీర్ల పండుగ అని వారన్నారు.

**లింగాల, మేజర్ న్యూస్:** మొహరం పండుగ పురస్కరించుకొని లింగాల లోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వద్ద జబ్బార్ ఆధ్వర్యంలో యువకులు బెల్లం పానకం (షర్బతు) వితరణ చేశారు. లోక కల్యాణం కోసం కర్బలాలో ఇమాం హుసేన్ త్యాగానికి ప్రతికగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబ్బార్,సాదిక్, సమీ, వంశీ, బాబు, వేణుగోపాల చారి, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** ఉదాని పొగలతో తప్పెట్ల దరువులకు సవ్వ సెన్ ధూలే జవ్వాసెన్ ధూలే దూలేదూలే కాసిమి దుమ్ము లేపు రా కాసేము అంటూ యువకులు పెద్దలు అగ్నిగుండం చుట్టూ ఎంతో ఉత్సాహంగా అడుగు చిందులు వేస్తూ ఆటలు ఆడారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పీర్ల చావడీలలో పీర్లకు రంగురంగుల వస్త్రాలతో పుష్పాలతో అలంకరించారు. భక్తిశ్రద్ధతో హిందువులు ముస్లింలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సరిగేస్తలు జరుపుకొని అనంతరం బుధవారం సాయంత్రం నిమజన కార్యక్రమానికి బయలుదేరారు.

**మదనాపురం, మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలోని దుప్పల్లి, తిర్మలాయ పల్లె, కర్వేన, గోపన్ పేట తదితర గ్రామాలలో బుధవారం గ్రామస్తులు మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పీర్ల చావిడి దగ్గరకు ప్రజలు, భక్తులు వెళ్లి మంగళవారం రాత్రి అలాయి బలాయి ఆడి అలరించారు. మరికొందరు అగ్నిగుండంలో తిరిగి భక్తిని చాటు కున్నారు. మత సామరస్యానికి ప్రతీకగా అందరూ ఒక్కటై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పీర్లు గ్రామం గుండా తిరిగి చివరకు నిమజ్జనానికి వెళ్ళే వరకు ప్రజలు వెంట ఉంటూ ఉత్సవాలను జరిపారు.

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో బుధవారం నాడు మొహరం పండుగను ఘనంగా జరుపుకున్నారు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం బేధం లేకుండా మొహరం పండుగను జరుపుకున్నారు ఈ సందర్భంగా సాయంత్రం మండల కేంద్రంలోని పీర్ల మసీదు నుంచి పీర్లను ఊరేగింపుగా తీసుకువెళ్లారు పెద్ద మొత్తంలో ప్రజలు పాల్గొన్నారు.




















**చారకొండ: మేజర్ న్యూస్ :** కులమతాలకు ప్రతీకగా నిలిచే మొహరం సంబరాలను బుధవారం మండలంలోని జూపల్లిలో గ్రామస్థులు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకొన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముస్తఫా ముజుభాయ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పీర్లచావిడి వద్ద భక్తులు అలాయ్, బాలాయ్ పేరుతో ఆటపాటలతో వివిధ వేషధారణలతో సంబురాలు జరుపుకొన్నారు. పీర్లను ప్రధాన వీదుల గుండా ఊరేగించారు. అనంతరం పీర్లను గ్రామ సమీపంలో ఉన్న చెరువుకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముస్తాపముజ్జుబాయి, నిర్వహకులు మైనొద్దిన్,వెంకటయ్యగౌడ్, సాయిలు, యూసప్, కాశీం, అక్రం. సిరాజ్, నాయకులు బాలెమియ. అక్కి కొండల్ గౌడ్, ఆక్కి శ్రీనివాసులుగౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో బుధవారం నాడు ముస్లిం మైనార్టీ సోదరులు మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, మత సామరాశ్యాలకు అతీతంగా ఈ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా సవాళ్లకు కొబ్బెర బెల్లం కుడకలను ద టి లను కట్టి తమ తమ మొక్కలను తీర్చుకున్నారు, సవాళ్లను చూడటానికి వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చి తిలకించారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మొహరం పండుగ సందర్భంగా ఆయా మసీదులలో వెలసిన ఫీర్లు బుధవారం సాయంత్రం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కూచూరు గ్రామంలో కొలువుదీరిన పీర్లు ఉసేని అలాం, అక్బర్ అలీ, ఖాసీం అలీ,లాల్ సాబ్ లను సీనియర్ జర్నలిస్టు యాదిలాల్ దంపతులు దర్శనం చేసుకుని దట్టీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.మత సామరస్యానికి ప్రతీక, ఐక్యతకు నిదర్శనం మొహర్రం వేడుకలు అని అన్నారు.

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** త్యాగానికి ప్రతీకగా నిలిచే మొహరం పండుగను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని పీర్ల చావడి వద్ద రాత్రి వేళల్లో అలై బలై ఆడుతూ యువకులు, బొడ్డెమ్మలతో మహిళల తో సందడిగా మారాయి.వారం రోజులపాటు ఆయా గ్రామాల్లో పీర్ల పండుగతో పండుగ వాతావరణం సంతరించు కుంది. మహిళలు గోధుమ రొట్టె, బెల్లంతో తయారుచేసిన మాలిజాను పీర్లకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారంతో మొహరం వేడుకలు ముగిశాయి.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఈరోజు శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపూర్ గ్రామం లో... మొహరం పండగ సందర్భంగా... కమలాపురం గ్రామ అధ్యక్షుడు మల్లేష్ పిలుపుమేరకు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో గల దర్గాను శ్రీ శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని అలాగే స్వామివారికి మొక్కులు చెల్లించడంలి %శ్రీ% జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, కంభలాపురం గ్రామ కన్వీనర్ మల్లేష్,మాజీ సర్పంచ్ వెంకటస్వామి, నాయకులు రాజవర్ధన్ రెడ్డి, రాములు, నాగసానిపల్లె గ్రామ యువ నాయకులు పరశురాముడు మరియు కమలాపురం గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మొహరం సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పిర్లను గ్రామంలో ఊరేగించి ఉత్సవాలు జరుపుకోవాలని కులమాతాలకు అతీతంగా అందరు పాల్గొని పూజించారు. మండలంలో కులమతాల కతీతంగా మంగళవారం రాత్రంతా మొహరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు మసీదులలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాలలో భక్తులు పూలు దట్టీలు సమర్పించారు పలు గ్రామాల్లో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదాయ నృత్యాలు చేశారు హిందువులు ముస్లింలు కలిసికట్టుగా పేర్లే ఎదుట డప్పుల చెప్పులతో ఆడి పాడిన అలాయ్ బలయ్ భక్తులను ఆకట్టుకుంది తెల్లవారుజామున పీర్లు ఇంటింటికి తిరుగుతూ భక్తులు దట్టిలు కుడుకలు బెల్లం సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు ఈ పీర్ల వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న పీర్లగుట్ట ఇమామ్ హుస్సేన్ పీర్లు భక్తుల కేరింతల మధ్య ఘనమైన వీడ్కోలుతో నిమ్మజనానికి తరలివెళ్ళాయి. నిమజ్జనం సందర్భంగా జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ బండారు, కృష్ణ, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి,యుగంధర్ రెడ్డి, స్టార్ రహీమ్, డ్యానియలు తదితరులు పాల్గొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఇమామ్ హుస్సేన్ సోదరులు లోక కళ్యాణం కోసం ప్రాణాలు అర్పించిన సందర్భంగా వారి త్యాగాల ఫలితమే పీర్ల పండుగ అని హిందూ ముస్లిం సోదరులు కలసి ఐక్యమత్యంతో జరుపుకొనే ఏకైక పండుగ అని నందిమల్ల అశోక్ అన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** స్థానిక మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు పీర్లను ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య వీధి వీధిన ఊరేగింపులో పాల్గొని పీర్లని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. గ్రామంలో హిందూ ముస్లింలు కులమతాలకు అతీతంగా మొహరం పండుగను జరుపుకుంటారు. మహిళలు బోడ్డెమ్మలతో పాటలు పాడుతూ యువకులు అలై బలై తొక్కుతూ కొలంట పాటలు పాడుతూ మొహరం వేడుకలు జరుపుకున్నారు.

**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నటువంటి ఈ మొహరం పండుగను గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవడం జరుగుతుంది. ఈ సిపూర్ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది హసన్ హుస్సేన్ గా వేలిచినటువంటి పీర్లకు లాడే కడితే పిల్లలు కానివారికి పిల్లలు అవుతారని జనాలకు ఒక నమ్మకం. ఈ కార్యక్రమాన్ని పెద్దలు ఎండి ఉమ్మర్ ఖాన్, హుస్సేన్ ఖాన్, ఎండి దౌలత్ ఖాన్, మాసం సాబ్, రహీం, బడే సాబ్, రాజా సాబ్, పెద్దల సహకారంతో ఈ మొహరం పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.

## నిబంధనలు అధికారులకు పట్టవా ?





**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ప్లాస్టిక్ ఫ్రీ జోన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఫారెస్ట్ అధికారులు సైతం గత నెల రోజులుగా షాపుల్లో ప్లాస్టిక్ వాడకం నిషేధిస్తూ నిబంధనలు అతిక్రమించిన వారికి ఫైన్ విధిస్తున్నారు. ఇటీవల ఒక మహారాష్ట్ర వ్యక్తి అడవిలో ప్లాస్టిక్ బాటిల్ వాడారని అధికారులు 2 వేల రూ. ఫైన్ విధించారు. కాగా బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా లొద్ది మల్లయ్య వద్ద ఫారెస్ట్ అధికారులు ఎవరిని రానివ్వకుండా గస్తీ కాశారు. ప్లాస్టిక్ తీసెకెళ్ళకుండా వత్తిడి చేశారు. తీరా మధ్యాహ్నం భోజన సమయంలో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ప్లేట్లలో అడవిలో భోజనం చేశారు. దీంతో స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. భక్తులకు నిబంధనలు కానీ అధికారులకు పట్టవా అంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు వాళ్ళ ఇష్టం అనుసారంగా చేస్తున్నారు మరి సామాన్య జనులకు మరి ఫైన్ లు ఎందుకు భక్తుల కు అడవిలో దేవాలయాలు ఉన్నవి దాంట్లోకు అనుమతులు లేవు అంటారు మరి మీరు చేసే పని అడవి జంతువులకు హానికరం కాదా దీనిని గమనిస్తున్న ప్రజలు ఆగ్రహానికి గురవుతున్నారు.

## ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో తొలి ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి సతీమణి సి బి ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ దంపతులు స్వామివారిని దర్శించుకుని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులతో కుంకుమార్చన చేయించి ఎమ్మెల్యే వంశీకృష్ణను వారి సతీమణి డాక్టర్ అనురాధను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

## నేడు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం

### - సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసినఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చింతరేవుల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నేడు లక్ష లోపు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతులతో కలిసి చింతరేవుల గ్రామ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి రెడ్డి, ప్రభాకర్ గౌడ్, అజయ్, డి.ఆర్ విజయ్, శివారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, డి.వై రామన్న ,విజయ భాస్కర్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మహబూబ్, ఈశ్వర్, హనుమంత్ రెడ్డి, కొత్త గణేష్, శ్రీనివాస్ రెడ్డి, పూడూరు చిన్నయ్య, నరేష్ గౌడ్, కృష్ణ, పవన్ రెడ్డి, రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్నా ట్రాన్స్ఫార్మర్‌లు.. ఆందోళనలో అన్నదాతలు..



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు సాంకేతిక కారణాల వల్ల కాలిపోతున్నాయి. దాంతో రైతులు సొంతఖర్చులు పెట్టుకొని జిల్లాకేంద్రానికి తీసుకొనివచ్చి మరమ్మతు చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నారాయణపేట, దామరగిద్ద మండలాలకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రం నారాయణపేటలో ఉన్నది. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే ఆయా మండలాల రైతులు తమ సొంత ఖర్చులతో మరమ్మతు కోసం జిల్లా కేంద్రంలోని మరమ్మతూ కేంద్రానికి తీసుకొని వస్తున్నట్లు రైతు వాపోయారు. పదిహేను రోజుల లో దాదాపు మూడు సార్లు ట్రాన్స్ఫార్మర్ కలిపోయిందని మరికల్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు కుర్వ నర్సిములు ఆవేదన వ్యక్తం చేశారు. కలిపోయిన ప్రతి సారి సొంత డబ్బులతో దాదాపు ముప్పై కిలోమీటర్ల నుండి వాహనాల కిరాయి చెల్లించి తెస్తున్నట్లు తెలియజేశాడు. పలుమార్లు ట్రాన్స్ఫార్మర్ మోర ఇస్తుంటే విద్యుత్ శాఖ అధికారులు చొరవ చూపకుండా చోద్యం చూస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ముందే వర్షాలు సరిగ్గా పడలేక దీంతో తమ పొలాల్లో నీరు లేక పైర ఎండిపోయే ప్రమాదముందని రైతు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ముందస్తు చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.

## బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు సరికావు

- అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని అభినందించండి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్
- గతంలో ఎన్నడు లేని విధంగా జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి...!
- పనికిరాని మాటలు మాట్లాడకుండా అభివృద్ధికి సహకరించండి
- ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి





**బాలానగర్ మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు సరికాని జడ్చర్ల నియోజకవ ర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని అభినందించాలని మాటతప్పని, మడమతిప్పని నాయకులు మా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అని, పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన చేపడుతున్నారని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, అనవసరమైన పనికిరాని మాటలు మాట్లాడకుండా అభివృద్ధికి సహకరించాలని సీనియర్ నాయకులు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి తదితరులు పేర్కొన్నారు. బుధవారం ఈమెరకుబలానగర్ మండల కేంద్రంలోని హిల్ పార్క్ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బాలానగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం అనేది ప్రజల చిరకాల కోరిక అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న జీఓను రద్దు చేయకుండా పనులు ప్రారంభించారని అన్నారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే అభివృద్ధిని స్వాగతించాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ గ్రామాలను కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ! మోసం చేసిన బీ ఆర్ ఎస్ నాయకులను ప్రజలు నమ్మరని, సొమ్ము ఒకరిది సోకొకరిది అని అనడం సరికాదన్నారు. భూములు అమ్ముకున్నది బీఆర్ఎస్ నాయకులని,? అక్రమాలకు పాల్పడితే మా ఎమ్మెల్యే సహించరని తెలిపారు. ఆరు మండలాల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఐదేళ్లలో మెటల్ రోడ్ లను బీటీ రోడ్లుగా మారుస్తున్నామని తెలిపారు. అమ్మపల్లి రోడ్డు వద్ద ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పాండురంగ స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలి - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** పాండురంగ స్వామి వారి అనుగ్రహం అందరిపై ఉండాలని మహబూబ్ నగర్‌ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని బండ్లగేరిలో కొలువైన శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి వారి పురాతన ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ధ్వజారోహణం చేసి ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ ఆలయాన్ని అందరం కలిసి పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రెండు రోజులు పాటు జరిగే రుక్మిణీ పాండురంగ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పట్టణ ప్రజలంతా పాల్గొన్నాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతన్న యాదవ్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, లక్ష్మయ్య, చిన్న, రఘు, ఆనంద్ కుమార్, ప్రవీణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757